

ఇవిఎం వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గురువారం విలసవిల్లి సచివాలయంలో ఓటర్లకు ఇవిఎంల పనితీరుపై అవగాహన కల్పించారు. సర్పంచ్ సలాది ఊర్మిలదేవి అధ్యక్షతన తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి ఇవిఎంలు ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించారు. వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, కోలా ఏసు, బళ్ల నాగ సతీష్, భూ రీసర్వే డిటి జి.సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి దాసరి కష్ణాజీ, విఆర్ఒ అహ్మద్ ఆలిషా, నందుల సత్య తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్ వెంకటేశ్వరి

విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత

మంత్రి పినిపే విశ్వరూప్

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పురపాలక సంఘంలో మరియు అల్లవరం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత స్థానిక పురపాలక సంఘ కార్యాలయావరణంలో ఐడిఎస్ఎంటి నిధులైన రూ.3.20 కోట్లు అంచనా వ్యయంతో నిర్మించనున్న సామాజిక సాంస్కృతిక ఇన్స్టిట్యూషనల్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమిపూజ నిర్వహించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబులు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తదుపరి గడియార స్తంభం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టినరోజు మరియు వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి వికలాంగులకు పంపిణీ చేశారు. అదేవిధంగా విభిన్న ప్రతిభావంతులైన వికలాంగులను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా సిఎం జగన్ పుట్టినరోజున పేద మహిళలకు చీరలు, వికలాంగులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ఎంఎల్సి ఆధ్వర్యంలో ప్రారంభించారు. స్థానిక ప్రాథమిక ఉపఆరోగ్య కేంద్రం నందు సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరంలో మంత్రి పాల్గొని యువతను అభినందించారు. అనంతరం స్థానిక డంప్ యార్డు వద్ద నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును వారు ప్రారంభించారు. అనంతరం అల్లవరం మండలం తూర్పులంక కోడూరుపాడు రెల్లిగడ్డ మొగళ్ళమూరు గ్రామాలలో సుమారుగా కోటి 30 లక్షల రూపాయలతో నిర్మించనున్న రహదారుల భవనాల శాఖ రోడ్లకు తూర్పులంక వద్ద శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరించి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దంగేటి దోరబాబు, పురపాలక సంఘం చైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, పురపాలక సంఘ కమిషనర్ విఐపి నాయుడు, వైస్ చైర్మన్ నాగాబాబు, కౌన్సిలర్లు, ఎంపిపి శేషారావు తదితరులు పాల్గొన్నారు.



అమలాపురం జిల్లా బాలుర ఉన్నతపాఠశాల్లో విద్యార్థులకు ట్యాబ్లు అందజేస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్, పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు

పేదింటి పిల్లలకు డిజిటల్ విద్యావకాశాలు

ఉప్పలగుప్తం స్థితి మంతుల పిల్లలకు దీటుగా పేదింటి పిల్లలకు డిజిటల్ విద్యా అవకాశాలు సిఎం జగన్ కల్పిస్తున్నారని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు అన్నారు. గొల్లవిల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో గురువారం హెచ్ఎం ఎల్.రాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 8 వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన ట్యాబ్ లను జెడ్పిటిసి సభ్యులు సంపదరావు, సర్పంచ్ లు జొన్నాడ శ్రీదుర్గ, యర్రంశెట్టి రామచంద్రరావు, ఎంఇఓ లు కె.కిరణ్ బాబు, ఎస్.సత్యకృష్ణ తదితరులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి వైర్మన్ దొనిపాటి రమా వెంకటరమణ, ఎంపిటిసి సభ్యుడు దొనిపాటి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక విద్య పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకోవాలి

రామచంద్రపురం ఆధునిక ప్రపంచంలో టెక్నికల్ విద్య పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని, ఆధునిక విద్య విజ్ఞానం ద్వారా విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవచ్చని ఎంపిపి అంబటి భవాని అన్నారు. ఆమె పట్టణంలోని మున్సిపల్ హై స్కూల్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బైజూస్ ట్యాబ్ లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, డివైఇఒ శ్రీపాద లక్ష్మీనరసింహ ఫణి, మూడు మండలాల హెచ్ఎంలు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

విప్లవాత్మక మార్పుల దిశగా అడుగులు

మామిడికుదురు ప్రభుత్వ పాఠశాలల్లోవిప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే దిశగా వైసిపి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. నగరం హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో ట్యాబ్లను గురువారం అందజేశారు. పేదింటి పిల్లలు అంతర్జాతీయ వేదిక పై సత్తా చాటాలని సాంకేతిక విద్య ను అందుబాటులోకి తెచ్చేందుకు ట్యాబ్లు అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎన్.లక్ష్మీ నారాయణ, ఎంఇఒ-2 ఎం.వెంకట్రావు, సర్పంచ్ జాలెం రమణ కుమారి, హెచ్ఎం విజయకుమారి, తులా గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రపురం మున్సిపల్ హైస్కూల్లో బైజుస్ ట్యాబ్ లు పంపిణీ చేస్తున్న ఎంపిపి భవాని



ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి జెడ్పి ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు ట్యాబ్ లు అందజేస్తున్న జెడ్పిటిసి సంపదరావు




మామిడికుదురు మండలంల నగరం లో విద్యార్థులకు ట్యాబ్ లు అందిసున్న ఎంఎల్ఎ చిట్టి బాబు

భూహక్కు చట్టం రద్దుకు డిమాండ్

ప్రజాశక్తి-మామిడికుదురు

ప్రజల స్థిరాస్తులకు భద్రత లేని భూ యాజమాన్యహక్కు చట్టం 2022రద్దు చేయాలని కోరుతూ గురువారం న్యాయవాదులు తహశీల్దార్ కార్యాలయం ధర్నా నిర్వహించారు. భూ యాజమాన్య చట్టం లో లోపాలు సరి చేసి తాజాగా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తహశీల్దార్ రియాజ్ హుస్సేన్ కు డిమాండ్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో రాజోలు న్యాయవాదుల సంఘము అధ్యక్షులు కోట సుధాకర్, దేవ రాజేంద్రప్రసాద్, గంటి రవికుమార్, జాలెం భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ముసుగులో రాజకీయ జోక్యాన్ని పెంచే నల్ల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ముమ్మిడివరం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెవెల్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రజా రైతు వ్యతిరేక ఎపి ల్యాండ్ టైట్లింగ్ చట్టం 22 ను రద్దు చేయాలని కోరుతూ స్థానిక పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఎదుట గురువారం న్యాయ వాదులు విధులు బహిష్కరించి రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఈ చట్టం న్యాయ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉందని,దీని ప్రకారం కొత్తగా చేసే సర్వే అన్ని రెవెన్యూ పరిధిలోకి రావడంతో రాజకీయ పలుకుబడి కలిగిన వారే భూ హక్కులను పొందే ప్రమాదం ఉందని, వీటిపై వివాదాలు ఉంటే ట్రిబ్యునల్ లో పరిష్కరించు కోవాలంటే సామాన్య పేద ప్రజలకు సాధ్యం కాదని పేర్కొన్నారు. లోప భూయిష్ట మైన ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో న్యాయ వాదులు రామాయణం, మనేశ్వర రావు, రెడ్డి సత్యనారాయణ, దొనిపాటి ఆంజనేయులు, బీర ప్రసాద బాబు, గంధి వెంకట రామారావు, తదితరులు పాల్గొన్నారు.



మామిడికుదురులో వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు



ముమ్మిడివరంలో న్యాయవాదుల నిరసన

కుష్టు నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలో ఎన్జిఒ హోంలో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ కార్యక్రమం పై 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లకు గురువారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా అడిషనల్ డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ భరత లక్ష్మి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కోనసీమ జిల్లాలో 72 మంది కుష్టు రోగి మందులు వాడుతున్నారని, కుష్టు వ్యాధి లక్షణాలు, వ్యాధిని నివారించే విధానం గురించి వివరించారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ఆశాలు, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని స్పర్శ లేని మచ్చల కోసం, నరాల ఇన్ఫెక్షన్ కోసం పరీక్ష చేయాలని వాటి వివరములు ఎప్పటికప్పుడు ఎఎన్ఎంలు యాప్ లో నమోదు చేసుకోవాలన్నారు. లక్షణాలున్న కేసులను డాక్టర్లు పరిశీలించి నిర్ధారించి ట్రీట్మెంట్ ఇవ్వాలన్నారు. ప్రతి పిహెచ్సి లోను సెర్చ్ టీంలను ఏర్పాటు చేయాలని సూచించారు. కుష్టు వ్యాధి సోకిన వారిని త్వరితగతిని గుర్తిస్తే అంగవైకల్యాన్ని నివారించవచ్చని తెలిపారు.ఈ ఇంటింటి సర్వే డిసెంబర్ 27వ తేదీ నుంచి జనవరి 12వ తేదీ వరకు నిర్వహించాలని ఆదేశించారు. సబ్ డివిజనల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ లక్షణాలు బట్టి కేసులను వర్గీకరించి చికిత్స ఇవ్వాలని తెలిపారు.కార్యక్రమంలో డివిజనల్ సూపర్వైజర్ జి.కమల్ శేషు, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్లు ఎం.వెంకటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్లు సూపర్వైజర్లుపాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఛైర్పర్సన్ రాణి

సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-మండపేట


నియోజకవర్గ నలుమూలల నుంచి బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీలు తరలివచ్చి బిసి సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి కోరారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో ఛైర్పర్సన్ రాణి మాట్లాడుతూ సిఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పాలనకు మద్దతుగా నియోజక వర్గ పరిధిలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బిసి సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలన్నారు. కార్యక్ర మంలో టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, షేక్ మరియు షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, కౌన్సిలర్ నీలం దుర్గ, వైసిపి నాయకులు మొండి మురళి పాల్గొన్నారు.

27న కాట్రేనికోన మండల సమావేశం

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల ప్రజా పరిషత్ సర్వసభ్య బడ్జెట్ సమావేశము ఈనెల 27న ఎంపిపి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎస్.వెంకటాచలం గురువారం తెలియజేశారు. బడ్జెట్, సర్వసభ్య సమావేశానికి ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, అధికారులు, శాశ్వత ఆహ్వాని తులు హాజరుకావాలన్నారు.

కార్టూ'నిజం'



మానవహారాలు, రిలే నిరాహార దీక్షలు

10వ రోజుకు అంగన్వాడీల సమ్మె



మండపేటలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు చేస్తున్న సమ్మె గురువారం నాటికి 10వ రోజుకు చేరింది. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ అంగన్వాడీలు మానవహారాలు నిర్వహించి నిరసన తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాదులు తదితరులు మద్దతు తెలిపారు. **ముమ్మిడివరం** అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోపోవడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం అని సిఐటియు నాయకుడు బలరాం మండి పడ్డారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం అవరణలో అంగన్వాడీల నిరసనదీక్షలు 10వ రోజుకు చేరుకున్నాయి.ఈ దీక్షలలో పాల్గొన్న అంగన్వాడీ వర్కర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించమని కేంద్రాలను మూసి వేసి ఒక పక్క దీక్షలు చేస్తుంటే, మరో పక్క ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తు ఆ కేంద్రాల తాళాలను పగలగొట్టడం ద్వారా ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అనంతరం అంగన్ వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జాతీయ రహదారి 216 పై మానవ హారం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనలో నిమ్మకాయల వెంకటేష్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పాము బాలయ్య మరియు అంగన్వాడీ వర్కర్లు ఎం. విజయలక్ష్మి, ఎస్.దుర్గ మహేశ్వరి, జి.మంగాయమ్మ, జి.అనంతలక్ష్మి, ఆర్.అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **మండపేట** తమ డిమాండ్ల సాధనే లక్ష్యంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీలు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమ న్యాయమైన కోర్కెల కోసం సమ్మె చేస్తుంటే అంగన్వాడీల కేంద్రాల తాళాలు బద్దలు కొట్టడం దారుణమన్నారు. ప్రభుత్వ నిరంకురశ వైఖరికి తగిన మూల్యం తప్పక చెల్లించుకుంటుందన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఇస్తానన్న సిఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం దిగచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండపేట ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ బేబీ, ఆదిలక్ష్మి, సిహెచ్.రాణి, మంగాదేవి, జానకి, అనంత, దేవకి, దుర్గా తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** తహశీల్దార్ కార్యాలయం ఎదుట 10వ రోజు సమ్మె లో భాగంగా 30మంది అంగన్వాడీలు రిలే నిరాహర దీక్షలు చేపట్టి నిరసన తెలిపారు. రాజోలు న్యాయవాదులు ఆచంట శ్రీనివాస్, తాళ్ల నాగరాజు, గంటి రవికుమార్, కోట సుధాకర్, జాలెం భాస్కరరావు, దొంగ రామ మోహనరావు, దేవ రాజంద్ర ప్రసాద్ తదితరులు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. **కొత్తపేట** తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ కొత్తపేట అంగన్వాడీలు గురువారం మానవహారంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిరసన శిబిరం నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లారు అక్కడ మానవహారం నిర్వహించారు తమ డిమాండ్లు నిర్వహించాలని నినాదాలు చేశారు అనంతరం ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ నాయకురాలు పి వెంకటలక్ష్మి కె సూర్య కళ ఇందిరా రాణి సుశీల నిర్మల సత్యవేణి కృష్ణవేణి సుమతి సుశీల మాట్లాడుతూ నాలుగేళ్ల అయినా తమ డిమాండ్లు నెరవేర్చలేదని వాపోయారు. వెంటనే ప్రభుత్వం మాట నిలుపుకుని తమ వేతనాలు పెంచాలని సుశీల డిమాండ్ చేశారు గత పది రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.**రామచంద్రపురం** మున్సిపల్ ఆఫీస్ వద్ద అంగనవాడీలు చేస్తున్న సమ్మె గురువారం 10వ రోజుకు చేరుకుంది. ధర్నా లో సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరామ్, అంగనవాడి జిల్లా కార్యదర్శి దుర్గమ్మ , ప్రజాక్ట్ అధ్యక్ష రాలు వీరలక్ష్మి అద్వర్యం లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు . మున్సిపల్ కార్మికులు, ఆర్టిసి కార్మికులు సమ్మెకు మద్దతు తెలియ చేశారు. టిడిపి నాయకులు విజయలక్ష్మి అంగన్వాడీలకు మద్దతుతెలియచేసారు. ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కె.సత్తిబాబు నిమ్మరసం ఇచ్చి గురువారం దీక్ష చేసిన వారిని విరమింపజేశారు. సమ్మెలో అంగనవాడి జిల్లా సభ్యులు వాసంశెట్టి సూర్యకుమారి, మండల అధ్యక్షులు విజయలక్ష్మి, .శ్రీదేవి, సెక్టర్ లీడర్స్ జహీరా,.దుర్గ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజగోపాల్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. **అమలాపురం** అమలాపురం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అంగన్వాడీల సమ్మె గురువారం 10వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సమ్మె శిబిరంలో పి.అమూల్య,విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకృప ,బేబీ గంగారత్నం,ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో జాతీయ రహదారి 216పై అంగన్వాడీల మానవహారం



మామిడికుదురులో అంగన్వాడీదీక్షలకు మద్దతు తెలుపుతున్న న్యాయవాదులు



కొత్తపేటలో మానవహారం నిర్వహిస్తున్న అంగన్వాడీలు



రామచంద్రపురంలో అంగన్వాడీల మానవహారం



విలేకరులతో మాట్లాడుతున్న వెంకటరమణ

నష్టపోయిన రైతులను ఆదుకోని వైసిసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి-రాజోలు:

ఇటీవల వచ్చిన మిచౌంగ్ తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను వైసిపి ప్రభుత్వం ఆదుకోవాలనే ఆలోచన లేకపోవడం దురదష్టకరమని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టిడిపి పిఠాపురం నియోజకవర్గ పరిశీలకులు బోళ్ల వెంకట రమణ అన్నారు. గురువారం తాటిపాక లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటరమణ మాట్లాడుతూ అధికారంలో లేనప్పుడు రైతు రాజ్యం తీసుకొస్తానన్న వైఎస్.జగన్ ముఖ్యమంత్రి కాగానే రైతులు లేని రాజ్యాన్ని సృష్టించారని అన్నారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమే నని దానికి నిదర్శనం యువగళం ముగింపు మహాసభకు వచ్చిన జనసమూహమేనని అన్నారు. అన్నదాతల ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో ఉండగా.. కౌలు రైతుల బలవన్మరణాల్లో రెండో స్థానంలో నిలిచిందన్నారు. వైసిపి నాయకులు సరఫరా చేస్తున్న నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, పురుగుమందులతో అన్నదాతలు అప్పుల్లో కూరుకుపోయారని విమర్శించారు.



కళ్లద్దాలు అందజేస్తున్న సర్పంచ్ విజయలక్ష్మి

హామీల అమలుకు ఎస్ఎస్ఎ ఉద్యోగుల డిమాండ్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సమగ్ర శిక్షా అభియాన్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ మరియు పార్ట్ టైమ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని జిల్లా ఎస్ఎస్ఎ జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ కళాశాల లోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు ఉపాధ్యాయ సంఘాలైన యుటిఎఫ్, ఎస్టియు నాయకులు మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ గత ఎన్నికల ముందు పాదయాత్ర సందర్భంగా ఎస్ఎస్ లో పని చేస్తున్న ఉద్యోగులకు హెచ్ ఆర్సి పాలసీ, పిఆర్సి వర్తింప చేస్తామని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని హామీలు ఇచ్చారన్నారు. అయితే ఆ హామీలు ఇప్పటికీ హామీలుగానే మిగిలా యని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా మూడు నెలలుగా జీతాలు లేక కుటుంబాలు పస్తులుంటున్నాయని, త క్షణమే మూడు నెలల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు జన సేన నాయకులు పితాని బాలకృష్ణ, గొదశి పుండరీష్, కడలి వెంకటేశ్వర రావు, వనచర్ల బాలకృష్ణ తదితరులు సంఘీభావం తెలిపారు.ఈ సమ్మెలో పి.రవి కుమార్, అనూష, శ్రీనివాస్, రెహ్మాన్, గంగాధర రావు, వెంకటేశ్వర రావు, గౌతమ్ సుబ్రహ్మణ్యం, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.



బంగారపు పుష్పాలు

వెంకన్నకు బంగారు పుష్పాల బహూకరణ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామికి బంగారు పుష్పాలు గురువారం బహూకరించారు. మండపేటకు చెందిన వేగుల్ల వీరా వెంకటసత్యనారాయణ చౌదరి, రేణుక దేవి దంపతులు స్వామివారికి 80 గ్రాములు108 బంగారు పుష్పాలను ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు అలా ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు అందజేశారు.

ఉపాధి తనిఖీపై గ్రామసభలు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

నల్లూర గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉపాధి హామీ సామాజిక తనిఖీపై గ్రామ సభలు నిర్వహించారు. ఎస్ఆర్పి సిహెచ్.నాగ సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కురిపూడి ఉదయశ్రీ రాంబాబు అధ్యక్షతన జరిగిన ఉపాధిహామీ తనిఖీపై గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. డిఆర్పి గ్రామంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ లో సేకరించిన వివరాల పనులను డి ఆర్పిలు సభలో చదివి వినిపించారు. ఉపాధి హామీ చట్టంలో జాబ్ కార్డు దారులు ప్రభుత్వం నిబంధనల ప్రకారం రెండు పూటల పని చేయాలని ఎపిఒ వెంకటలక్ష్మి ఉపాధి కూలీలకు సూచించారు. కార్యదర్శి సుధారాణి, టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఉచితంగా కళ్లద్దాల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం (అల్లవరం)

అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో గల పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగాఇలబ్ధిదారులకు ఉచితంగా కళ్లఅద్దాలను సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేజి హెల్త్ ఆఫీసర్ రాపాకు సౌమ్య, ఎఎన్ఎం అమరావతి, బ్రహ్మానందం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కట్నం వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

తరచూ అదనపు కట్నం తేవాలంటూ వేధిస్తున్న భర్త అత్తమామలపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని అంకంపాలెం గ్రామానికి చెందిన వట్టపాటి కిరణ్ రావులపాలెం మండలం ఈతకోట గ్రామానికి చెందిన శిరీష్ ప్రేమించుకున్నారు పెద్దల సమక్షంలో పెళ్లిచేసి వివాహం చేసుకున్నారు. వీరి కాపురం కొన్ని నెలలు సజావుగా సాగింది ఐదేవల కాలంలో పుట్టింటి నుంచి అదనపు కట్నం తేవాలంటూ భర్త, అత్త చిన్న అత్త, చిన్న మావయ్యలు వేధిస్తున్నారంటూ గురువారం పోలీసులు ఫిర్యాదు చేసింది ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.వి.కిరణ్ కుమార్ తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుని మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

పామాయిల్ తోటలో గెలలు కోస్తుండగా విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం గండేపల్లిలో చోటు చేసుకుంది. తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం జేగురుపాడుకు చెందిన పంజాపు తెలుపులయ్య తన భార్య, కుమారుడు చక్రవర్తి (15)తో కలిసి కొప్పుల వీరన్న రెడ్డి పామాయిల్ తోటలో కూలి పని నిమిత్తం వచ్చారు. తోటలో పామాయిల్ గెలలు కోసే పొడవాటి ఇనుప కత్తి అక్కడే ఉన్న 11 కెవి విద్యుత్ వైరుకు తగలడంతో చక్రవర్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన రిపోర్టుపై ఎస్ఐ వై.గణేష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

13 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

వేట్లపాలెం పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. కొమ్ము సత్యనారాయణ అతని బడ్డీ కొట్టులో అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్నట్టు వచ్చిన సమాచారంతో పోలీసులు దాడి చేశారు. దుకాణం నుంచి 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు సిఐ సురేష్ తెలిపారు. సత్యనారాయణపై కేసు నమోదు చేసినట్టు సిఐ తెలిపారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-గండేపల్లి

కె.సూరంపాలెంకు చెందిన బొట్ల నాగేశ్వరరావు (41) అనారోగ్యంతో బాధ పడుతూ కుటుంబ పోషణ కష్టమై అప్పుల బాధలు తట్టుకోలేక గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కె.సూరంపాలెంలోని పామాయిల్ తోటలో పురుగు మందు తాగడంతో సమాచారం తెలుసుకున్న స్థానికులు కుటుంబ సభ్యులు కాకినాడ జిజిహెచ్‌లో జాయిన్ చేశారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్టు గండేపల్లి ఎస్ఐ పి.సీతారామరాజు తెలిపారు

చెరువులో గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి-గండేపల్లి

జెడ్.రాగంపేట బావి చిట్టి చెరువులో గుర్తుతెలియని మృతదేహన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో సంఘటన స్థలానికి వెళ్లి పోలీసులు మృతదేహన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపారు.

పెదపూడిలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-అంబాజీపేట

పెదపూడి లో గురువారం శ్యామ్ శాఖ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపిపి సత్యనారాయణ, రాష్ట్ర ఎస్‌సి సెల్ మాజీ నాయకులు పెదపూడి శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు తెలియపరచి అసమర్థ పాలనను తరిమి కొట్టాలన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని టిడిపి మేనిఫెస్టో వివరించి బాండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి. అర్జునరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

'నిధుల మళ్లింపుపై ఆరోపణలు తగదు

ప్రజాశక్తి-అమలాపురం

గతంలో ప్రోటోకాల్ గురించి మాట్లాడినందుకు తనపై వైసిపి నాయకులు ఈ విధంగా కక్షపూరితమైన కుట్రకు పూనుకున్నారని అమలాపురం మండలం గున్నేపల్లి అగ్రహారం సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు(రాము) అన్నారు. రూ.20 లక్షలు నిధులు దారి మళ్లించానని ఆరోపణ చేయడం తగదని, ప్రభుత్వం వారిదే, వారే అధికారంలో ఉన్నారు కాబట్టి ఏ విచారణకైనా సిద్ధమే అని రాము ఈ సందర్భంగా తెలిపారు. స్థానిక సిద్ధార్థ నగర్ కు చెందిన ప్రజలు సర్పంచ్ పై చేసిన ఆరోపణల నేపథ్యంలో గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

ఘనంగా పిఎంపిల దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ

కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిఎంపిల 61వ ఆవిర్భావ దినోత్సవం కాకినాడ ఎస్.కన్వెన్షన్ హాల్లో జిల్లా అధ్యక్షుడు కెఎస్.ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు మాట్లాడారు. పిఎంపిలు గ్రామాల్లో ఎనలేని సేవలందిస్తున్నారని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తమ పరిధిలో ప్రథమ చికిత్స మాత్రమే అందిస్తూ నూతన వైద్య విధానాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం నిర్వహించిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో కాకినాడకు చెందిన మెడ్వే సంజీవి హాస్పిటల్ డాక్టర్ నెక్కంటి సూర్య ప్రసాద్, డాక్టర్ పర్వత సందీప్, డాక్టర్ నెక్కంటి కిన్నెర వీణ, డాక్టర్ కృష్ణ పృథ్వీ, డాక్టర్ కె.హిమబిందు, డాక్టర్ ఎ.రవి, ఆసుపత్రి సిఇఒ వెంకట ఫణిధర్ ప్రసంగించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుమళ్ల రాంబాబు, రాష్ట్ర గౌరవ సలహాదారు కోన చిన్నారావు, ఎండి.తానీషా, బళ్ల శ్రీనివాసరావు, కోన సత్యనారాయణ, పి.దేవానందం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిఎం జగన్ పుట్టినరోజు


రామచంద్రపురంలో కేక్ కట్ చేస్తున్న మంత్రి వేణు, పాల్గొన్న పార్టీ శ్రేణులు

ప్రజాశక్తి-యంత్రాంగం

ఎపి సిఎం వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలను గురువారం వైసిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల సేవాకార్యక్రమాలు నిర్వహించారు. **అమలాపురం** సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా అమలాపురం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు వైసిపి ల్లా ఐటి విభాగం అధ్యక్షులు తోరం గౌతమ్ రాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ చేతుల మీదుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పళ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ, తుని నియోజకవర్గ అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వైసిపి అమలాపురం పట్టణ అధ్యక్షులు సంసాని నాని, మున్సిపల్ వైస్ చైర్మన్ నాని రాజు, అమలాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ దొంగ రుద్రమణి తదితరులు పాల్గొన్నారు. అమలాపురం, కామ్మశాల పేట లో గల సెయింట్ జోసెఫ్ హోమ్‌లో వృద్ధుల సమక్షంలో జగనిజం సభ్యులు కేక్ కట్ చేసి వారికి పండ్లు పంపిణీ చేశారు. జగన్ 51 వ పుట్టినరోజు సందర్భంగా అమలాపురంలోని 51మంది పేదలు,అనాధలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జగనిజం జిల్లా కో ఆర్డినేటర్ చింతా కిరణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సాధే సుమంత్, విప్పర్తి నరేష్, గున్నేపల్లి శంకరం, అమీర్ హుస్సేన్,కంఠిరెడ్డి కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం (అల్లవరం)** ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు అల్లవరం మండలం గోడిసెంటర్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు సమక్షంలో సిఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. అనంతరం బొమ్మి నరసింహమూర్తి మరియు మంగాయమ్మ ఫౌండేషన్ ద్వారా ఎంఎల్‌సి ఇజ్రాయిల్ వృద్ధులకు, వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి యిళ్ల శేషారావు, జెడ్‌పిటిసి సభ్యుడు గౌతమి మహేష్, వైస్ ఎంపిపి వడ్డి గంగా తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** గ్రామంలో సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు గ్రామ వైసిపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిఏసిఎస్ చైర్మన్ పెంటపాటి వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. టికెట్ ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేశారు. **రామచంద్రపురం** సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలను రామచంద్రపురం నియోజకవర్గంలో ఎంపీ బోస్ తనయుడు పిల్లి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో నుండి భారీ స్థాయిలో వైసిపి కార్యకర్తలు అభిమానులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును సూర్య ప్రకాష్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గం జగనన్నకు గెలిపించి బహుమతిగా అందజేద్దామని అన్నారు. అనంతరం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో రోగులందరికీ పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గాదంశెట్టి శ్రీధర్, కుయ్యేరు సర్పంచ్ పంపన సత్యానందం, జుత్తుగ శ్యాం ప్రసాద్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి అభిమానులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **మండపేట** పట్టణంలో సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో స్థానిక సత్యశ్రీ సెంటర్‌లో గల వైఎస్ఆర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ వచ్చిన పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా రైస్మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఆదివరంగా మెర్లపాలెం, ఏడిద గ్రామాల్లో జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. **అంబాజీపేట** సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు వక్కలంక లో నిర్వహించారు. గ్రామపంచాయతీ వద్ద కేక్ కట్ చేసి వద్ధులకు దుప్పట్లు, పండ్లు, పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు పిల్లి సత్యవేణి, వార్డు మెంబర్లు, సచివాలయ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలను వైసిపి నాయకులు నిర్వహించారు. ఓల్డ్ అయినాపురం డ్రైన్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాశి రాజ్యలక్ష్మి దుర్గారావు, జెడ్‌పిటిసి సభ్యుడు నేల కిషోర్ కుమార్, సర్పంచుల సమైక్య అధ్యక్షులు గంటి వెంకట సుధాకర్, ఎంపిపి మండల కన్వీనర్ నల్ల నర్సింహమూర్తి, ఏఎంసి వైస్ చైర్మన్ కాశి హనుమంతరావు, సర్పంచులు, ఎంపీటీసీలు ,సొసైటీ అధ్యక్షులు, నాయకులు,తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు. **ఉప్పలగుప్తం** సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా గొల్లవిల్లిలో వైసిపి మండల అధ్యక్షుడు ఐద్రి బాబ్జి ఆధ్వర్యంలో కేకును జెడ్‌పిటిసి సభ్యుడు గెద్దం సంపదరావు, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, స్థానిక సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ,డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు తదితరులు కట్ చేశారు. **అయినవిల్లి** ముక్తేశ్వరం సెంటర్లో కేక్ కటింగ్ చేసి సిఎం జగన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, మట్టపర్తి రామారావు, గుత్తుల నాగబాబు, రావూరి బుజ్జి, పినిపె బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


రామచంద్రపురం ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేస్తున్న పిల్లి సూర్యప్రకాష్


అంబాజీపేట మండలం వక్కలంకలో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ దంపతులు


అల్లవరం మండలం గోడిలో వృద్ధులకు చీరలు అందజేస్తున్న ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయెల్ తదితరులు

రాజమహేంద్రవరం రూరల్ నుంచి ప్రజా సేవ చేస్తా: మంత్రి వేణు

ప్రజాశక్తి-రామచంద్రపురం

తాను ఎక్కడ ఉన్నా ప్రజాసేవ చేస్తానని, రాజమహేంద్రవరం రూరల్ నుంచి సేవ చేస్తానని మంత్రి వేణు అన్నారు. సిఎం జగన్ జగన్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా మంత్రి వేణు కార్యకర్తలతో మాట్లాడారు.

రామచంద్రపురంలో స్వేచ్ఛ స్వచ్ఛ సేవ అనే పదం పరిచయం చేశానని వాటి కోసమే పని చేశానని అన్నారు 1999 నాటికి తాను 29 ఎకరాల భూమి కలిగి ఉన్నానని వివరించారు. ఎక్కడ 30 ఏళ్లుగా శత్రువులుగా ఉన్న ఇద్దరిని మిత్రులుగా చేశానన్నారు. జగన్ సూచనలు మేరకే రాజమహేంద్రవరం రూరల్ వెళుతున్నట్లు ఆయన తెలియజేశారు. తనకు అడ్రస్ లేదని గతంలో కొందరు వ్యాఖ్యానించారని, తనకు కార్యకర్తలు ఎక్కడ అడ్రస్ కల్పించారని ఆయన తెలిపారు. ఇద్దరు కాదు 20 మంది కలిసినా నాకేమీ కాదనిఅన్నారు. అయితే ఇక్కడ నుంచి తనను వేరేచోటకు వెళ్లాలని బోసు చెబితే ఆనందంగా వెళ్లేవాడిని అని అన్నారు. ఇప్పటివరకు రాజోలు మలికిపురం, కాకినాడ, రామచంద్రపురం నుంచి పోటీ చేశానని, అయితే ఎక్కడికి వెళ్ళినా మళ్లీ క్యాబినెట్ మంత్రిగానే తిరిగి వస్తానని అందులో సందేహం లేదన్నారు. పేదవాడికి హాని చేసే శక్తులు ఒకటి అవుతున్నాయని దీనిని కార్యకర్తలంతా గమనించాలనిఎవరికి ఏ ఆపద వచ్చినా తాను తన కుటుంబం ఎప్పుడూ ఆదుకోవడానికి సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మళ్లీ జగన్ సిఎం కావాలని కావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అనంతరం జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కేకును ఆయన కట్ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

ఉత్సాహంగా చెకుముకి పోటీలు


అమలాపురంలో జెడ్‌పి బాలికల హైస్కూల్లో విజేతలతో జెవివి నాయకులు తదితరులు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో గురువారం చెకుముకి పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లాస్థాయి ఎంపికైనవారిని పలువురు అభినందించారు. పలువురు ప్రముఖులు ప్రసంగించారు. వివరాలు ఇవి..

అమలాపురం చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా స్థానిక జెడ్‌పి బాలికలు హైస్కూల్లో జన విజ్ఞాన వేదిక(జెవివి) అమలాపురం శాఖ మండలస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను అమలాపురం అర్బన్, రూరల్ మండలాలకు నిర్వహించింది. ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూల్స్ నుంచి ఎంపికైన 48 మంది విద్యార్థులు పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్ కు ముందు జరిగిన సమావేశానికి జిల్లా జెవివి అధ్యక్షులు డాక్టర్ ఐఆర్. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించి మాట్లాడారు. సమావేశంలో జెవివి నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, బి.ఎన్. వెంకటేశ్వరరావు, ఎం.హనుమంతరావు, డి.నాగేంద్ర రాజు, బి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట** మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ క్విజ్ పోటీలకు అంబాజీపేట, తొండవరం,ఇసుకపూడి, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం పాఠశాలల నుంచి 15 మంది విద్యార్థులు హాజరైనారు. స్థానిక హైస్కూల్లో హెచ్‌ఎం కె.సాయిరాం అధ్యక్షతన గురువారం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉప్పుగంటి భాస్కరరావు, యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు వి. సత్యనారాయణ, జిల్లాకౌన్సిలర్ ఎం.సూర్యనారాయణ, బి.వెంకటేశ్వరరావు, బిఎస్ఎన్ మూర్తి, పి.రాంబాబు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** స్థానికబాలికోన్నత పాఠశాలలో జెవివి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి మండల కేంద్రంలోని శ్రీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ప్రథమ బహుమతి, రాఘవేంద్ర పబ్లిక్ స్కూల్ ద్వితీయ బహుమతి, కొత్తూరు శ్రీ విద్యా పబ్లిక్ స్కూల్ తతీయ బహుమతి పొందారని మండల జనవిజ్ఞాన వేదిక కోఆర్డినేటర్ వై.వి.వి.రమణ గురువారం తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి చెమడులంక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ బహుమతి, డాక్టర్ బొబ్బాజయశ్రీ గర్ల్స్ హై స్కూల్ ద్వితీయ బహుమతి, నర్సిపూడి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల తతీయ బహుమతి పొందారని కూడా తెలిపారు. ముఖ్య అతిథులుగా స్థానిక బాలికోన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్‌ఎం కె.సుబ్బారావు, యుటిఎఫ్ అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు, జెవివి మండల అధ్యక్షులు గుంటూరి చలపతి హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాన్, మాధవి లత, క్రరీ రాజు, యార్లగడ్డ రాజు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుకోవడం ప్రతి భారతీయ పౌరుడి విధి అని జెవివి జిల్లా శాఖ కార్యదర్శి గండి స్వామి ప్రసాద్ అన్నారు. జెవివి మండపేట మండలం, పట్టణ శాఖల ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్ష పోటీలు మండపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగాయి. ఈ పోటీ పరీక్షలను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేలంగి నాగ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి జెవివి మండపేట పట్టణ శాఖ అధ్యక్షులు పడాల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. విజేతలను యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కొవ్వూరి గోపాలకృష్ణారెడ్డి యుటిఎఫ్ జిల్లా నాయకులు గొడవర్తి సుధాకర్ ఎం.శ్రీనివాస్, కె.సత్తిబాబు, జెవివి పట్టణ కార్యదర్శి బి.రాజేంద్ర తదితరులు అభినందించారు. **ఆత్రేయపురం** మండలంలోని మెర్లపాలెం శివారు వి.వి.పాలెం లోని నక్షత్ర స్కూల్ ఆవరణలో మండల స్థాయి జెవివి వేదిక చెకుముకి పరీక్ష నిర్వహించి విజేలకు బహుమ తులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ జెవివి అధ్యక్షులు డాక్టర్ రవికుమార్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కాజా మొహిద్దీన్, నక్షత్ర స్కూల్ డైరెక్టర్ కృష్ణా రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ జ్యోతి బసు, ఆత్రేయపురం మండల విద్యాశాఖ అధికారులు వి.వరప్రసాద్, పచ్చా సాహెబ్‌లు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ప్రసాదు మరియు బాలా తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే "చెకుముకి సైన్స్ సంబరాల"ముఖ్య ఉద్దేశ్యం అని డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జన విజ్ఞాన వేదిక కన్వీనర్ నేరెడుమిల్లి అబ్బులు అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికొన్నత పాటశాలలో గురువారం మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలు జిల్లా ఉపాధ్యక్షుడు జె.సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా జన విజ్ఞాన వేదిక కన్వీనర్ నేరెడుమిల్లి అబ్బులు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. పలువురు జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైనట్లు న్యాయ నిర్ణేతలు పేర్కొన్నారు. **మామిడికుదురు** హైస్కూల్లో హెచ్‌ఎం సిహెచ్.నిరంజని అధ్యక్షతన మండల సాయి చెకు ముఖి టాలెంట్టేస్టుట్ పోటీలు జరిగాయి. మండల విద్యా శాఖ అధికారి ఎస్‌విఎస్.లక్ష్మీ నారాయణ, ఎంఇఒ -2. మోకా వెంకన్నబాబు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఆత్రేయపురం మండలం వి.వి.పాలెంలోని నక్షత్ర స్కూల్లో జరిగిన పోటీల్లో విజేతలతో జెవివి నాయకులు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బసు తదితరులు


అంబాజీపేటలో చెకుముకు పోటీల్లోవిజేతలు తో ఉపాధ్యాయులు

ఎస్ఐ కొలువులకు ఇద్దరు ఎంపిక


తల్లిదండ్రులతో శ్రీలత

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో ఉప్పలగుప్తం మండలం, కాట్రేనికోన ఇద్దరు అమ్మాయిలు ఎస్ఐ కొలువులు సాధించారు. వివరాలు ఇవి..

ఉప్పలగుప్తం ఉప్పలగుప్తం మండలం తీర గ్రామమైన ఎన్.కొత్తపల్లి సర్పంచ్ కుంచే చిట్టి కుమారి కుమార్తె కుంచే శ్రీలత గురువారం వచ్చిన ఎస్ఐ పరీక్ష ఫలితాల్లో 201 మార్కులు సాధించి ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికయింది.శ్రీలత ప్రస్తుతం ఎన్.కొత్తపల్లి సచివాలయంలో మహిళా పోలీస్ గా విధులు నిర్వర్తిస్తోంది..పదో తరగతి వరకు స్థానిక ఎంపిపి, జెడ్పి ఉన్నత పాఠశాలల్లో శ్రీలత విద్యనభ్యసించి అనంతరం బిటెక్ ఇంజనీరింగ్ పూర్తి చేసింది.చిన్ననాటి నుంచి తను పోలీస్ కావాలన్నా పట్టుదలతో తన తల్లిదండ్రులు చిట్టి కుమారి,చిన్ని, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఎస్ఐ ఉద్యోగం సాధించినట్టు శ్రీలత తెలిపింది. శ్రీలతను కుటుంబ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు లంకే రామకష్ణ వర్మ, బొడ్డు బుజ్జి, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. **కాట్రేనికోన** మండలం బలుసుతిప్పకు చెందిన తిరుమాని లోకేశ్వరి ఇటీవల మొదటి ప్రయత్నంలో ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికైంది. దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు వెళితే తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో ఒకటైన బలుసుతిప్ప కు చెందిన తిరుమాని సత్యానందం నిరుపేద కుటుంబం. ఆయన ఉప్పుమడుల్లో కూలీగా పనిచేస్తాడు. అతని ఇద్దరు కుమార్తెలు. వీరిలోఒకరైన లోకేశ్వరి 7వ తరగతి వరకు బలుసుతిప్పలో, టెన్త్ వరకు కందికుప్ప హైస్కూల్లో చదువు కుంది. పై చదువులకు ఆర్థిక స్థోమత లేక పోవడంతో కాకినాడ లోని తన మేనత్త కాలాడి వీరవేణి వద్ద ఉంటూ గాయత్రి కళాశాల్లో ఇంటర్ పూర్తి చేసింది. తర్వాత గవర్న మెంట్ డిగ్రీ కళా శాల్లో బిఎస్‌సి కూడా పూర్తి చేసి ంది. అనంతరం కాకినాడ శ్యామ్ ఇన్స్టిట్యూషన్ లో ఎస్ఐ ఉద్యోగానికి శిక్షణ పొందింది. మొదటి ప్రయత్నంలోనే ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికైంది. తన మేనత్త కూడా కూలీ పని చేసుకొని తనకు అండగా నిలబడిందని, తన పెదనాన్న సత్యానందరావు తనకు ఆదర్శమని లోకేశ్వరి తెలిపింది. నిరుపేద కుటుంబం వచ్చి ఎస్ఐగా కొలువు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచింది లోకేశ్వరి.


లోకేశ్వరి

'యువగళం' విజయవంతం

ప్రజాశక్తి-కొత్తపేట

యువగళం పాదయాత్ర సందర్భంగా ఈ నెల 20న జరిగిన సభ విజయవంతం అయిందని కొత్తపేట మండలం టిడిపి నాయకులు కంఠం శెట్టి శ్రీనివాసరావు ధర్నాల రామకృష్ణ, ముత్యాల బాబ్జి , పల్లి ఏసు తదితరులు అన్నారు. వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ముగింపు కాదు ఇది ఒక నూతన శకం ప్రారంభాన్ని సూచిస్తుందన్నారు. యువగళం విజయవంతంతో వైసిపి నేతల అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ కలిసికట్టుగా నడుస్తున్నారన్నారు హలో ఎపి బై బై వైసిపి అని నినాదాలు చేశారు

హక్కుల కోసం పోరాటానికి సిద్ధం


ప్రజాశక్తి-గండేపల్లి

తమ హక్కుల కోసం పోరాటానికి సిద్ధంగా ఉన్నామని మండల సమగ్ర శిక్ష అభియాన్ జెఎసి నాయకుడు జయబాబు అన్నారు. సమ్మెకు వెళుతున్నట్టు మండల విద్యాశాఖ అధికారికి సమ్మె నోటీసు ఇచ్చినట్టు తెలిపారు. కాకినాడలో జరిగే సమ్మెకు జయబాబు తదితరులు తరలి వెళ్లారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పెంచాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నెల్లి

ప్రజాశక్తి - అంబాజీపేట

మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా నెల్లి వెంకటరమణ మూడవసారి అమలాపురంలో రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ కమిటి అధ్యక్షులు జంగా గౌతమ్, జిల్లా అధ్యక్షులు ప్రభాకరరావు చేతులు మీదుగా గురువారం నియామక పత్రం అందుకున్నారు. మూడవ సారి అవకాశం కల్పించిన పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్దరాజు, జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు, జంగా గౌతము, తన నియామకానికి సహకరించిన మహమ్మద్ ఆరిఫ్,ఎమ్.మోహనరావు, ఎం.శ్రీమన్నారాయణ, ఎండి ఇస్మాయిల్ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



నియామక పత్రం అందుకుంటున్న నెల్లి వెంకటరమణ

యానాం వార్తలు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - యానాం

యానాం ఓల్డేజ్ హోమ్ ఆధ్వర్యంలో యానాం ప్రభుత్వ పాఠశాలలు, శారద విద్యానికేతన్ ఎయిడెడ్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 310 మంది విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. స్థానిక సర్వ శిక్ష అభియాన్ కాన్ఫరెన్స్ హాల్లో రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులకు యానాం ఓల్డేజ్ హోమ్ కో ఆర్డినేటర్ పెసలు గంగయ్య గురువారం స్టడీ మెటీరియల్ అందజేశారు. విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆకాంక్షించినట్టు తెలిపారు. 15 ఏళ్లుగా ఈ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దంగేటి త్రిమూర్తులు, కెఎన్.లక్ష్మి, నళిని, కె.రవిశంకర్, భవానీ ప్రసాద్, పి.రామ్ గోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా కనకాల తాతయ్య జయంతి

ప్రజాశక్తి - యానాం

మాజీ ఎంఎల్ఎ కనకాల తాతయ్య జయంతిని స్థానిక సమాచార శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఫెర్రీ రోడ్డులోని ఆయన విగ్రహానికి యానాం పరిపాలనాధికారి మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ పూలమాలలు వేసి నివాళ లర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో కలకాల రామదాసు, చింతా వెంకట్లు, కెఎల్‌వి ప్రసాద్, కనకాల తాతయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.